
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శుక్రవారం 04 ఏప్రిల్ 2025

# తోపుదుర్తి బ్రదర్స్, జగన్ రెడ్డి పై నిప్పులు చెరిగిన పరిటాల సునీత

- కారు బాంబు, టీవీ బాంబు, 45హత్యలకు సమాధానం చెప్పి జిల్లాలో అడుగు పెట్టు
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సంచలన వ్యాఖ్యలు
- గంగుల, సానే కుటుంబాలను మళ్లీ ఫ్యాక్షన్ ఊబిలోకి లాగుతున్నారు
- ఆ రెండు కుటుంబాలు తోపుదుర్తి బ్రదర్స్ కుట్రలో బలి కావద్దు
- లింగమయ్య కుటుంబాన్నే కాదు తోపుదుర్తి బ్రదర్స్ బాధితులను కూడా జగన్ పరామర్శించాలి
- సూట్ కేసులో దుస్తులు కాస్త ఎక్కువగా పెట్టుకుని రావాలన్న సునీత
- ఎంపీపీ ఎన్నిక గెలవాలంటే మాకు అది పెద్ద సమస్య కాదు
- పాపంపేటలో ఇళ్ల కూల్చివేతలో 8 కోట్లు తీసుకున్నట్టు నిరూపించాలని సవాల్
- పరిటాల కుటుంబం ఇచ్చే కుటుంబం.. తీసుకునే కుటుంబం కాదు
- తోపుదుర్తి బ్రదర్స్, జగన్ రెడ్డి పై నిప్పులు జరిగిన పరిటాల సునీత

అనంతపురం, ఏప్రిల్ 3 (అనంత ప్రభ)
మాజీ మంత్రి పరిటాల రవీంద్ర హత్య వెనుక వైసీపీ అధినేత జగన్ రెడ్డి హస్తం ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు. సిబిఐ కూడా ఈ కేసులో జగన్ని విచారించిందని ఆమె అన్నారు. రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి సంఘటన నేపథ్యంలో జగన్ జిల్లాకు వస్తుండటంపై ఆమె తీవ్రంగా స్పందించారు. అలాగే గత కొన్ని రోజులుగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరులు చేస్తున్న వ్యాఖ్యల మీద ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. గత కొన్ని రోజులుగా నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు అన్నింటిని ఆమె వివరించారు. అసలు విషయాన్ని పక్కదోవ పట్టిస్తూ కుల, శవ రాజకీయాలు చేస్తున్న వైనం గురించి ఆమె అనంతపురంలోని తన నివాసంలో మీడియాతో కూలంకశంగా మాట్లాడారు....




చేతనైతే 8కోట్లు నేను తీసుకున్నట్టు నిరూపించు ప్రకాష్ రెడ్డి

అనంతపురం రూరల్ మండల పరిధిలోని పాపంపేటలో ఇటీవల ఇళ్లు కూల్చివేత సంఘటనలో పరిటాల కుటుంబం హస్తం ఉందంటూ ప్రకాష్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యల మీద పరిటాల సునీత తీవ్రంగా స్పందించారు. పాపంపేట సర్వే నెంబర్ 106, 1వ లెటర్ లో 63 సెంట్ల స్థలం విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కలెక్టర్ రెవెన్యూ అధికారులు ముందుకెళ్లారన్నారు. ఇందులో ఎక్కడా రాజకీయ నాయకుల ప్రమేయం లేదన్నారు. కేవలం సుప్రీంకోర్టు ఆదేశాలను మాత్రమే రెవెన్యూ అధికారులు అమలు చేశారన్నారు. మొదట ఇళ్ళ కూల్చివేతను అడ్డుకునేందుకు మా పార్టీ నాయకులు కూడా చాలా ప్రయత్నాలు చేశారన్నారు. కానీ ఆ సమయంలో ప్రకాష్ రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. మూడు రోజుల తర్వాత ఈ సంఘటనను రాజకీయం చేస్తూ.. తమ మీద దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తాను 8 కోట్లు తీసుకొని. ఇందులో భవనాలు కట్టాలని చూస్తున్నారన్న ఆరోపణల మీద కూడా ఆమె ఘాటుగా స్పందించారు. తాను 8 కోట్లు తీసుకున్నట్టు చేతనైతే నిరూపించాలని సవాల్ విసిరారు. జెసిబి లు వస్తున్నాయంటే భయపడేది మా రాప్తాడు నియోజకవర్గ ప్రజలు కాదని.. తోపుదుర్తి సోదరులు మాత్రమేనన్నారు. నేను కూల్చాలి అనుకుంటే మీ హైదరాబాదులో ఉన్న బంగ్లాలను కూలుస్తానని హెచ్చరించారు. మాకు ఇల్లు లేదు అద్దె ఇంట్లో ఉన్నామంటూ దొంగ ఏడుపులు ఏడ్చే ప్రకాష్ రెడ్డి సోదరులకు హైదరాబాదులో భవనాలు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. జెసిబిల శబ్దం వస్తే ముందు భయపడేది మీరేనని సునీత అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా అధికారంలో లేనప్పుడు ఇంకోలా వ్యవహరించే పద్ధతి మాది కాదని సునీత అన్నారు. పరిటాల కుటుంబం ఇచ్చే కుటుంబమే తప్ప తీసుకునే కుటుంబం కాదని ఆమె స్పష్టం చేశారు...

కారు బాంబు, సూట్ కేస్ బాంబు, 45 హత్యలకు జగన్ సమాధానం చెప్పి రావాలి

తోపు సోదరులు ఎప్పుడు మాట్లాడిన టీవీ బాంబు గురించి ప్రస్తావిస్తుంటారని.. అయితే వారు కారు బాంబు గురించి ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. కారు బాంబు ఘటనలో 24 మందిని పొట్టన పెట్టుకున్నారని,. ఇందులో జర్నలిస్టులు కూడా ఉన్నారని ఆమె గుర్తు చేశారు.. ఈ సంఘటనలో తోపు సోదరులు జైలుకు కూడా వెళ్లి వచ్చారని అన్నారు. మంగళవారం వస్తానంటున్న జగన్ రెడ్డికి శుక్రవారం బాగా అచ్చి వస్తుందని.. ఆ వచ్చేటప్పుడు ఆయన కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పి రావాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డికి సూట్ కేసు బాంబు గురించి కూడా బాగా తెలుసునని ఆయన అప్పట్లోనే పరిటాల రవిని హత్య చేసేందుకు ప్రయత్నించారన్నారు. పరిటాల రవీంద్ర హత్య వెనుక జగన్ హస్తం ఉందన్నారు. అప్పట్లోనే సిబిఐ వారు కూడా అతన్ని విచారించిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాలో 45 మందిని పొట్టన పెట్టుకున్న చరిత్ర మీకు ఉందన్నారు. కారు బాంబు, సూట్ కేస్ బాంబుతో పాటు 45 మందిని చంపిన వాటికి సమాధానం చెప్పి జగన్ జిల్లాలోకి రావాలన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో కక్షలు రేపేందుకు జగన్ వస్తున్నారా అని ప్రశ్నించారు. మా ప్రాంతం ప్రశాంతంగా ఉందని అలా ఉండటం మీకు ఇష్టం లేదా అని సునీత నిలదీశారు...

పరిటాల, గంగుల, సానే కుటుంబాలు చాలా కోల్పోయాయి

తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరులు ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో మళ్లీ కక్షలు రేపాలని చూస్తున్నారన్నారని సునీత అన్నారు. వారు అధికారంలో ఉంటే ఒకలా ఉంటారని.. అధికారం లేకుంటే ఇలాంటి కక్షలు రేపడం అలవాటుగా మారిందన్నారు. మద్దలచెరువు గ్రామానికి చెందిన గంగుల కుటుంబాన్ని, కనుముక్కల గ్రామానికి చెందిన సానే కుటుంబాన్ని మధ్యలోకి లాగుతున్నారన్నారు. మా కుటుంబంతోపాటు ఆ రెండు

7లో

## పండ్లతోటలరైతులకు ఆధిక సబ్సీడీ నిధులుఇచ్చి ఆధుకోండి

శింగనమల, ఏప్రిల్ 3 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యములో నార్పలమండలములోనిబండ్లపల్లి, పప్పూరు,బోందలవాడ గ్రామాలలో ఉద్యానపంటలను పరిశీలించి రైతులతో ఈనెల8వతేదీన అనంతపురముజిల్లాకేంద్రములోని జిల్లాపరిషత్ హాలు లో జరిగే రాష్టస్థాయి ఉద్యానపంటల సధస్సుకు రావాలని పిలుపునివ్వడమైనది.

ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు
దఫేధార్ చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,

అనంతపురముజిల్లా ఉద్యాన పంటలకు అనువైన భూములు ఉన్నాయి కానీ సాగునీటి ప్రాజెక్టుల నిర్వీర్యం వలన చివరి అయుకట్టువరకు పారక బోరుబావులకుఊట జలాలుఅందక బావులు,బోరుబావులు ఎండిపోయిచాలాప్రాంతాలలో పండ్ల తోటలు ఎండిపోతున్నాయి ప్రభుత్వాలు పండ్ల తోటల పెంపకాలకోసము సరిగా సబ్సీడీలుఇవ్వకవాటిపైదృష్టి పెట్టకపోవడం వలన ఉద్యాన పంటలను జిల్లాలో రైతులు కష్టపడి పండ్లు కూరగాయలు పండిస్తే గిట్టుబాటుచ్చేవరకు నిల్వవుంచుకోనిఅమ్ముకోవడానికి కోల్డ్ స్టోరేజ్ లులేక పంటనష్టముఅనితెలిసినా నష్టానికి అమ్ముకోవడం జరుగుతున్నది మరోపక్క దళారుల బెడద అధికమవుతున్నది అందు కోసం పండ్లు కాయగూరలు పండించే రైతుల సమస్యలపైడ్రైల్యాండ్ హార్టికల్చరల్



సమస్యలపై సదస్సు జరుగుతున్నది కావున రాష్ట్ర వ్యాప్తంగాపండ్లతోట రైతులు కౌలుచేస్తున్న రైతులు హాజరవుతున్నారు అందుకోసంఈ నెల8వతారీఖునజిల్లాకేంద్రములోని జెడ్పి హాలునంధు జరిగే రాష్టస్థాయి హార్టికల్చరల్ సధస్సుజరుగుతుందికావున జిల్లా వ్యాప్తంగా రైతులు కౌలురైతులు సదస్సుకువచ్చి సలహాలు సూచనలుఇచ్చిపండ్లతోటసధస్సును జయప్రదం చేయవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ద్వారా రైతులతోకలిసిప్రచారముచేయడముజరిగింది. ఈ కార్యక్రమంలో నార్పలరైతుసంఘముమండలకార్యదర్శి,లలితమ్మ,సంజీవరాయుడు,ఈశ్వరయ్య,కళ్ళాయప్ప,లక్ష్మీదేవి,రామాంజినమ్మ,బాగ్యమ్మ,నాగవేణి,రాజమ్మ,ఈశ్వరమ్మ,తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సంగమేశ్వరస్వామి నూతన రథ నిర్మాణ పనులలో పెరిగిన వేగం

- శ్రీ సంగమేశ్వర స్వామి ఆశీస్సులతో రథ నిర్మాణం
- విరాళాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్న భక్తులు
- బ్రహ్మోత్సవాలు దగ్గర పడడంతో
- రథ నిర్మాణంలో పెరిగిన జోరు
- అహర్నిశలు శ్రమిస్తున్న గ్రామ పెద్దలు

కూడేరు, ఏప్రిల్ 4 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సంగమేశ్వరస్వామి వందల కాలం నాటి పురాతన రథం శిథిలావస్థకు చేరుకోవడంతో శ్రీ సంగమేశ్వర స్వామి ఆశీస్సులతో నూతన రథ నిర్మాణ సంకల్పానికి భక్తులు విరి విరిగా విరాళాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నాడంతో కూడేరు స్థానిక గ్రామ పెద్దలు భక్తి శ్రద్ధలతో శ్రీ సంగమేశ్వర స్వామి సంకల్పంతో నూతన రథ నిర్మాణనికి పనులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికి దాదాపు రెండు నెలలుగా స్థానిక గ్రామ పెద్దలు రథ నిర్మాణ పనులలో నిమగ్నమై ఒక్కొక్కరు ఒక్కొక్క పనిని ఎంచుకొని రథ నిర్మాణ పనులు చురుగ్గా సాగిస్తున్నారు. దానితో రథ నిర్మాణ పనులు ఆఖరి దశకు చేరుకున్నాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలు దగ్గర పడడంతో కూడేరు స్థానిక గ్రామ పెద్దల అహర్నిశలు శ్రమిస్తూ గట్టి పట్టుదలతో రథ నిర్మాణ పనులు లో వేగం పెంచారు. రథ నిర్మాణంలో చిన్న చిన్న పనులు సైతం త్వరితగతిన పూర్తి చేస్తున్నారు. స్వామిని దర్శించుకోవడానికి



వచ్చినటువంటి భక్తులు నూతన రథ నిర్మాణాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు. కూడేరు స్థానిక గ్రామ పెద్దలు మరియు రథ నిర్మాణదారులు తమ పనులు సైతం పక్కకు పెట్టి దేవుని కార్యము నిర్వర్తిస్తూ రథ నిర్మాణ పనుల్లో నిమగ్నమై రేయి పగలు కష్టపడుతూ రథ నిర్మాణ పనులు ఆఖరి దశకు చేరుకోవడంతో రథ నిర్మాణ పనులను బాధ్యతగా నిర్వహిస్తున్న గ్రామ పెద్దలను భక్తులు అభినందించారు.

## సీజనల్ వ్యాధులు నివారణ చర్యలపై సమీక్ష సమావేశం

అనంతపురం, ఏప్రిల్ 3 (అనంత ప్రభ)
అనంతపురం మరియు పుట్టపర్తి జిల్లాలలో క్షేత్రస్థాయిలో మలేరియ సిబ్బంది పర్యటించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తక్షణమే తగిన నివారణ చర్యలు తప్పక గైకొనాలని మలేరియా విభాగం రాష్ట్రస్థాయి డిప్యూటీ డైరెక్టర్ విజయవాడ ఎం రామనాథం గురువారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగిన సిబ్బంది సమీక్ష సమావేశంలో పేర్కొన్నారు ఉమ్మడి అనంతపురం జిల్లాలో మండల స్థాయిలో వివిధ డిపార్ట్మెంటల్ అధికారుల సహాయ సహకారాలతో గ్రామాలలో మలేరియా సభ్య యూనిట్ అధికారులు పర్యటించి వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామ సచివాలయ సిబ్బంది ముకుమ్మడిగా ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే జరపాలన్నారు సక్రమంగా పనిచేయని అధికారులపై చర్యలు ఉంటాయన్నారు గ్రామాలలో అవసరమైన చోట దోమల నివారణకు మలేరియా వర్కర్ల చేత తరచూ స్ప్రేయింగ్ చేయించాలన్నారు ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి అనంతపురం జిల్లా మలేరియా నివారణాధికారి




డి ఓబులు అసిస్టెంట్ మలేరియా అధికారులు కే సత్యనారాయణ లక్ష్మీ నాయక్ ఎంపీహెచ్ ఈ వోలు గిరిధర్ రెడ్డి బత్తుల కోదండరామిరెడ్డి చిగురుపాటి శ్రీనివాసులు గోపి నాయక్ మద్దయ్య నాగేంద్ర ప్రసాద్ ఎస్ తిరు పాల్ దేవలా నాయక్ రామాంజనేయులు సెమీవుల రమేష్ రామకృష్ణ తదితరులు మాట్లాడారు.
అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి ని కలిసి జిల్లా లో దోమ కాటు వల్ల కలుగు మలేరియా ,డెంగు మొదలగు వ్యాధుల పై మరియు వాటి నివారణ పై చర్చించారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్ టెక్నీషియన్స్ కు నెలవారి సమీక్షా సమావేశం

అనంతపురం, ఏప్రిల్ 3 (అనంత ప్రభ)
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సమావేశ భవనం నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి అధ్యక్షతన జిల్లా యందు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వుండు ల్యాబ్ టెక్నీషియన్స్ కు నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ డా ఈ బి దేవి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వివిధ జబ్బు లతో వచ్చే వ్యాధి గ్రస్తులకు అపరిధిలో చేయగలిగే 63 పరీక్షలు లో వారి పరిస్థితిని బట్టి డాక్టర్ సలహా మేరకు నాణ్యమైన పరీక్షలు తప్పని సరిగచేయాలని ఆదేశించారు ,
మరీముఖ్యంగా వ్యాధి గ్రస్తునికి వ్యాధి నిర్ధారణ జరిగినప్పుడే వ్యాధిని నయం చేయడానికి అవకాశం




ఉంటుందని తెలిపారు ,అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ల్యాబ్ టెక్నీషియన్స్ నిర్వహించే రికార్డ్స్ ని వారికి పంపిణీ చేశారు .
ఈ కారక్రమంలోజిల్లా మలేరియా అధికారి ఓబులు , అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారాయణ ,ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు .

## రీ సర్వే రికార్డులను తనిఖీ చేస్తున్న సర్వే డిప్యూటీ జాయింట్ ఇన్స్పెక్టర్ అంజినప్ప

కూడేరు, ఏప్రిల్ 4 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం నుందు గురువారం రోజున అనంతపురం జిల్లా సర్వే డిప్యూటీ జాయింట్ ఇన్స్పెక్టర్ అక్కులప్ప తహశీల్దారు కార్యాలయంలోని సర్వే రికార్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ఆయూషసిద్ధికి, విలేజ్ సర్వే అశ్విని, గీత, శివ , చంద్రశేఖర్ సర్వేయర్లు ఉన్నారు



## లక్ష్మం పల్లి ఎంపీపీ పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజ..




కళ్యాణదుర్గం, ఏప్రిల్ 4 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం నియోజకవర్గం సెట్టూరు మండలం లోని లక్ష్మం పల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గురువారం సరస్వతీ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు విద్యా సంవత్సరం ముగింపు సందర్భంలో ప్రతి పా-ఠశాలలో సరస్వతి దేవిని స్మరిస్తూ సరస్వతి దేవి యొక్క ప్రాముఖ్యతను గుర్తించుకోవడం విద్యలో ఒక భాగంగానే ఈ సరస్వతి పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది ఈ సందర్భంగా లక్ష్మంపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలో సరస్వతి పూజా కార్యక్రమం నిర్వహించి సరస్వతి దేవి విద్య యొక్క ప్రాముఖ్యతను గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేస్తూ ఇప్పటి విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణగా విద్యనభ్యసించి ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు ఈ పూజా కార్యక్రమం అనంతరం ప్రసాదాలు పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళి ఉపాధ్యాయులు శాంతి గీత లక్ష్మి పాహిమా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పిడుగు పడి వివాహిత మృతి



ఉరవకొండ, ఏప్రిల్ 4 (అనంత ప్రభ)
కదిరిపల్లి గుంతకల్ మండలంలో పొలం పనుల కోసం పొలంలో వెళ్లి తిరిగి వస్తుండగా భార్యాభర్తలు తప్పించుకొని భార్య ఇంద్రజ (25) మృతి చెందిన సంఘటన నెలకొంది. వివరాలు మృతురాలు ఒకటిన్నర సంవత్సరం కూతురు వుంది. భర్త వెంకటరమణ

## చౌక ధాన్యపు డిపోలపై తూనికల కొలతల శాఖ దాడులు



ఉరవకొండ, ఏప్రిల్ 4 (అనంత ప్రభ)
గుంతకల్ డివిజన్ పరిధిలోని కనేకల్ బొమ్మనహాల మండలాల్లో తూనికల కొలతల శాఖ అధికారులు గురువారం చౌక దుకాణాలపై దాడులు నిర్వహించారు కనేకల్ బొమ్మనహాల్ మండలంలోని పుల్లంపల్లి దేవగిరి క్రాస్ స్టోర్లను తనిఖీ చేశారు రెండు కిలోలకు సంబంధించిన డబ్బా పెట్టి కార్డుదారులను మోసగిస్తున్నాడని వీరిపైన కేసు నమోదు చేయడం జరిగిందని తూనికల కొలతల శాఖ అధికారి వై శంకర్ తెలిపారు పంచదార రూ17 కు గాను 20 రూపాయలు తీసుకుంటున్నాడన్నారు వీరిపైన శాఖపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలకు ఆహ్వానం



ఉరవకొండ, ఏప్రిల్ 4 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా పరిషత్ సమావేశం మందిరం లొ శనివారం, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి వేడుకలకు అనంతపురం జిల్లా ఎస్సీ వెల్ఫేర్ డిడి రాధిక మేడం మరియు ఎస్ డబ్ల్యూ దామోదర్ ఆదేశాల మేరకు నెంబర్ 2 హాస్టల్ వార్డెన్ జగన్నాథ్ సాకే. పురుషోత్తం, గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులును ఆహ్వానించడం జరిగింది.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలకు ఆహ్వానం



ధర్మవరం, ఏప్రిల్ 4 (అనంత ప్రభ)
ధర్మవరం పట్టణం దగ్గర నామాల గ్రామం బుక్కపట్నం పాపన్న మరణించగా విశ్వదీప సేవా సంఘం వారు వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం పై అవగాహన కల్పించి వారి కుటుంబ సభ్యుల సహకారంతో విశ్వ దీప సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డి వై కుల్లాయప్ప కంటి రెట్రావైల్ సెంటర్ టెక్నీషియన్ జి రాఘవేంద్ర, భాస్కర్ నేత్రాలను సేకరించడం జరిగింది. నేత్రదానానికి సహకరించిన కుతూరు గవ్వల దివ్య అల్లుడు నవిన్ మనుమరాల్లు గవ్వల భావన గవ్వల తన్వి గవ్వల జయనీ కి విశ్వదీప సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ జోడు లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథోత్సవం లగ్నపత్రిక



కూడేరు, ఏప్రిల్ 3 (అనంత ప్రభ)
కూడేరు మండలం కూడేరు గ్రామం నందు ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి పురాతన కాలం నాటి రథం స్థానంలో నూతన రథాన్ని నిర్మించడంతో రథోత్సవం వేడుకలు జరపడానికి ఆలయ అధికారులు గ్రామ పెద్దలు గురువారం సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగినది, ఈ సందర్భ, శ్రీ సంగమేశ్వర స్వామి వారికి లగ్న పత్రిక ప్రకటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాంగం శివ స్వామి లగ్న పత్రిక లోని విషయాలను గ్రామ పెద్దలకు ఆలయ అధికారులకు తెలియజేశారు,శ్రీరామనవమి పండుగ దినం నుండి శ్రీ జోడు లింగాల సంగమేశ్వరస్వామి రథోత్సవములో భాగంగా ఏప్రిల్ నెల6వ తేదీ నుండి"ఓబునాలు" ప్రారంభమై14 తేదీన వసంతాలు కార్యక్రమంతో సంగమేశ్వర స్వామి రథోత్సవాలు ముగుస్తాయి అని గ్రామం పెద్దలకు, భక్తాదులకు ఆలయ అధికారులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సాయి, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు,బాటవెంకటేష్, బొమ్మయ్య, రామ గౌని జయప్రకాష్ గౌడ్, శ్రీధర్ నాయుడు, గొల్ల వెంకటేష్ యాదవ్, అంకె బీమా, రాయమల్లు లింగమయ్య, కుక్కపల్లి వెంకటయ్య, అచ్చకోల సూరి, తప్పిట సంగప్ప, తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఆలయానికి కళంకితం తెచ్చేలా వ్యవహరించిన ఈఓ నరసింహారెడ్డి పై కేసు నమోదు చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలి




అనంతపురం, ఏప్రిల్ 3 (అనంత ప్రభ)
రాయదుర్గం పట్టణం కోటలో వెలసిన 400 ఏళ్ల చరిత్ర కలిగిన అతి పురాతన ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘోర అపచారం జరిగిందని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఆవేదన వ్యక్తం చేశాడు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఈవో నరసింహారెడ్డి వ్యవహరించడం దుర్మార్గమన్నారు. అనంతపురం జిల్లా ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు మరియు బీసీ సమన్వయ కమిటీ అధికార ప్రతినిధి శ్రీరాములు,జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప,ఆర్యవైశ్య మహాసబ,రాయలసీమ ఇంచార్జి చంద్ర మహేష్ తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.
విగ్రహాలు కదులుతున్నాయన్న సాకుతో పై అధికారులకు,స్థానిక భక్తులకు ఎటువంటి సమాచారం కూడా ఇవ్వకుండా విగ్రహాలను తీసి ఎవరికి తెలియకుండా పునప్రతిష్టించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. పాలకమండలి చైర్మన్ అధికారికంగా కాకపోయినప్పటికీ తానే చైర్మన్ అంటూ దగ్గరుండి విగ్రహాలను తీసి ప్రతిష్టించే అధికారం ఆ నాయకుడికి ఎవరిచ్చారు అంటూ ప్రశ్నించారు. కనీసం ఈవో కూడా ఆ సమయంలో అక్కడ లేకపోవడం వివిధ అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. విగ్రహాలను తీసి ఏమి చేశారు అన్న విషయం సీసీ కెమెరా ఫుటేజీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విగ్రహాలను తీసిన సమయంలో విగ్రహాల కింద ఉన్న నిధులు దొరికినట్లుగా ప్రజల్లో జోరుగా చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. ఇంతటి ప్రాచుర్యమున్న ఆలయంలో విగ్రహాలను సాధారణ మనుషులు సైతం తాకడంతో అపచారం జరిగినట్లు ప్రజలు,భక్తులు చర్చించుకుంటున్నారన్నారు. రాయదుర్గం కి కీడు తెచ్చేలా ఈవో వ్యవహరించాడని తీవ్రంగా విమర్శించారు. భక్తులకు పై అధికారుల కు నిజ నిర్ధారణలు తెలిపేలా తక్షణమే సిసి కెమెరా ఫుటేజీ వీడియోలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆలయ ఈవో నరసింహారెడ్డి పై కేసు నమోదు చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని చిందన-వారు నాగరాజు డిమాండ్ చేశాడు. రాయదుర్గం కు కీడు జరగకుండా తిరిగి ఆలయంలోని విగ్రహాలను పునః ప్రాణ ప్రతిష్ట జరిగేలా శాస్త్రబద్ధంగా అందరి సమక్షంలో నిర్వహించి ఆ దేవదేవుడి కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండేలా యజ్ఞ యాగాలు నిర్వహించాలని కోరారు. ప్రజలు భక్తుల్లో ఆలయంలో జరిగిన కీడుపై ఇంత చర్చ జరుగుతున్నప్పటికీ సంబంధిత బ్రాహ్మణ వర్గాలు, విశ్వహిందూ పరిషత్ పెద్దలు గాని,కూటమి మాజీ ఎమ్మెల్యే,ప్రస్తుత ఎమ్మెల్యే,ప్రతిపక్ష నాయకుడుగాని కనీసం నోరు మెదపకపోవడం ఏంటో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు హరి,రత్నమ్మ,జీలాన్ తదితర బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు

## లత్తవరంలో హంద్రీనీవా పిల్ల కాలువ భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం మంజూరు




ఉరవకొండ, ఏప్రిల్ 4 (అనంత ప్రభ)
మండలంలోని లత్తవరం గ్రామంలో హంద్రీనీవా పిల్ల కాలువ నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండవ విడత నష్టపరిహారం మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పరిహారం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివిధ రైతులకు మంజూరైన పరిహారం వివరాలను వెల్లడించారు. కళ్ళల వీరనారాయణకు రూ. 4,66,742, కళ్ళల చంద్రమౌళికి రూ. 4,66,742, పి.గోవిందమ్మకు రూ. 1,60,710, పాలడుగు చిన్న రామలింగప్పకు రూ. 1,80,798, చిలుకా హనుమంతప్పకు రూ. 1,40,621, బోధపాటి మధుకు రూ. 2,31,021, బోధపాటి ప్రభాకర్‌కు రూ. 1,30,576, బోధపాటి దివాకర్‌కు రూ. 1,30,576, బోధపాటి వెంకమ్మకు రూ. 1,25,557, అనసూయమ్మకు రూ. 1,25,557, పెద్ద ఆంజనేయులకు రూ. 1,80,801, విశ్వనాథ్ ఆంజనేయులకు రూ. 9,03,99, రామకృష్ణకు రూ. 9,03,99, శ్రీనివాసులకు రూ. 1,90,844, సుంకన్నకు రూ. 2,00,887, బత్తల సుంకన్నకు రూ. 2,23,124, బోయ సుంకమ్మకు రూ. 6,96,151, బోయ క్రిష్టమ్మకు రూ. 6,96,151 మంజూరైనట్లు పేర్కొన్నారు. మొత్తం రూ. 45,27,656 రైతుల ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు. నష్టపరిహారం మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌లకు లత్తవరంలోని రైతులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో రైతుల సంక్షేమానికి మరింత శ్రద్ధ చూపాలని కోరారు

## పార్టీ కోసం కష్టపడే వారి కి సమిష్టిగా కృషిచేసి న్యాయం చేద్దాం... వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వైపి రమేష్..



కళ్యాణదుర్గం, ఏప్రిల్ 4 (అనంత ప్రభ)
తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీ కష్టకాలంలో కూడా వెన్నంటే ఉండే తోడ్పాటు అందించిన ప్రతి కార్యకర్తను అధిష్టానం గుర్తించి న్యాయం చేస్తుందని వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై పి రమేష్ మండల పట్టణ అధ్యక్షులు గొళ వెంకటేశులు శర్ మాస్ పేర్కొన్నారు గురువారం పట్టణంలోని ప్రజా వేదిక వద్ద ఎమ్మెల్యే ఆమెలి నేని సురేంద్రబాబు సూచన మేరకు కళ్యాణదుర్గం రూరల్ మరియు పట్టణం లోని పార్టీ నాయకులు కార్యకర్తలతో సాధికారిక సర్వే అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ప్రతి బూతులోనూ 60 మందికి ఇద్దరు సాధికార మిత్రులను ఎంపిక చేయాల్సి ఉంటుందని అందులో కూడా ఒకరు మహిళ ఒకరు పురుషులు ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు నిజాయితీగా కష్టపడే ప్రతి కార్యకర్తకు ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా మన ఎమ్మెల్యే గారు నియోజక వర్గానికి అనేక రకాల నిధులు తీసుకురాబోతున్నారని వాటిని అభివృద్ధి పథంలో నడిపిస్తూ కార్యకర్తలు కూడా అభివృద్ధి చెందే విధంగా బలోపేతం చేస్తుందన్నారు పార్టీ కూడా ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తుందన్నారు గ్రామాలలో మన కుటుంబం పార్టీలో ఎటువంటి విభేదాలకు అవకాశం లేకుండా అందరికీ సమన్యాయం జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్ జాబితాలో అవకతవకలు లేకుండా ఓటర్ జాబితాను దగ్గర పెట్టుకుని ఓటర్ వెరిఫికేషన్ చేసి డబుల్ ఎంట్రీ చనిపోయిన వారు స్థానికేతర్లను గుర్తించి సంబంధిత వారి దృష్టికి తీసుకువెళ్లేలా మనమందరం కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల పట్టణ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పాపం పల్లి రామాంజనేయులు మాజీ కార్పొ రేషన్ డైరెక్టర్ డీకే రామాంజనేయులు మాజీ పట్టణ అధ్యక్షులు డిష్ మురళి మాజీ జెడ్పిటిసి కొల్లాపూ రప్ప తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కొండాపురం అనిల్ చౌదరి మార్కెట్ యార్డ్ చైర్మన్ బోయ లక్ష్మీదేవి నాయకులు గౌర్ల గోవిందరాజులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి కోనంకి అమరబిందో గోళ్ళ రమేష్ కోనంకి రాజశేఖర్ మల్లిపల్లి నారాయణ రామ్మోహన్ యాదవ్ మునీర్ ఖాన్ బసవరాజు గొళ రాము లక్ష్మీనారాయణ గోవిందు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అకాల వర్షాలతో పిడుగులు పడే అవకాశం ఉంది. జాగ్రత్తగా ఉండాలని కోరిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, ఏప్రిల్ 3 (అనంత ప్రభ)
జిల్లాలో అకాల వర్షాలు కురిసి, పిడుగులు పడే అవకాశం ఉందని ఎ.పి. విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొన్న నేపథ్యంలో అందరూ జాగ్రత్తగా ఉండాలని నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.
ముఖ్యంగా పిడుగులు పడే అవకాశమున్న పొలాల్లో పని చేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్ల కింద , బహిరంగ ప్రదేశాల్లో ఉండొద్దని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సూచించారు.
అలాగే విద్యుత్ మరియు వ్యవసాయ శాఖల అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకొని ఎక్కడ ఎలాంటి నష్టం జాగ్రత్త పడాలని సూచించారు

## శ్రీ సంగమేశ్వర నూతన రథ నిర్మాణానికి 10116 రూ లు విరాళాన్ని అందజేసిన కదిరిప్ప గారి జయమ్మ



కూడేరు, ఏప్రిల్ 3 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ జోడి లింగాల శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి కూడేరు గ్రామానికి చెందిన బోయ కదిరప్ప గారి జయమ్మ 10116 రూ లు విరాళాన్ని బుధవారం రోజున గుడి ఆవరణంలో స్థానిక గ్రామ ప్రజలకు పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సన్నిధి లో బోయ కదిరప్ప గారి జయమ్మ వారి కుటుంబ సభ్యులకు శాలవాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, అక్కులప్ప, అంకె సంగప్ప,అంకె రమేష్, కరణం నాగరాజు, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు

## ఏప్రిల్ 7 నుండి 17 వరకు కూడేరు స్టేట్ బ్యాంక్ రెన్యువల్




కూడేరు, ఏప్రిల్ 4 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంకు యందు క్రాప్ లోన్ తీసుకున్న రైతులు ఏప్రిల్ నెల 7వ తేదీ నుండి ఏప్రిల్ 14వ తేదీ వరకు అన్ని గ్రామాల రైతులకు క్రాప్ లోన్ రుణాలు రెన్యువల్ చేయడం జరుగుతుందని, క్రాఫ్ లోన్ తీసుకున్న రైతులు ప్రతి ఒక్కరూ పైన కనపరిచిన తేదీ లోపలగా రైతులందరూ రెన్యువల్ చేసుకోవాలని, రైతులకు తెలియజేశారు, సకాలంలో రెన్యువల్ చేసుకుంటే ప్రభుత్వం నుండి వచ్చే ఇన్సూరెన్స్,ఇన్పుట్ సబ్సిడీ ఇలాంటివి ప్రభుత్వం నుండి వచ్చే అవకాశాలను మీరు సద్వినియోగం చేసుకోవాలని, రైతులను కోరారు, మీకు కేటాయించిన తేదీలలో రెన్యువల్ తప్పక రైతులు చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ మేనేజర్ సురేంద్ర కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ గోపికృష్ణ విలేకరులకు తెలియజేశారు, రెన్యువల్ చేయించుకోవడం కోసం బ్యాంకుకు వచ్చే రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్, వన్ బి అడంగల్ వర్జినల్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్, పాస్ ఫోటో వీటిని తప్పకుండా రైతులు వెంట తీసుకుని రావాలని ఫీల్డ్ ఆఫీసర్ గోపికృష్ణ రైతులను కోరారు.

## భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి



పుట్టపర్తి, ఏప్రిల్ 4 (అనంత ప్రభ)
జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణకు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం స్థానిక
కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎన్.హెచ్ 342 , ఎన్ హెచ్ 716 జి ,జాతీయ రహదారులు, వివిధ భూ సేకరణ సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ కేటాయింపు ప్రతిపాదనలపైన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నియమ నిబంధనల మేరకు నివేదికలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు తహసీల్దార్లు కలెక్టర్ కార్యాలయనికి అందజేయాలని ఆదేశించారు. ప్యాకేజీ 2 క్రింద పెదబల్లి మరియు కప్పలబండ భూసేకరణకు సంబంధించి అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఎలాంటి పెండింగ్లో లేకుండాసత్వరమే పూర్తి చేయాలి
అధికారులను ఆదేశించారు.
ఏమైనా సమస్యలు ఉన్నచో భారత జాతీయ రహదారుల అథారిటీ వారు సంబంధిత తహసీల్దార్ లతో మరియు రెవెన్యూ డివిజన్ అధికారులతో సమన్వయ సహకారం చేసుకుంటూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కదిరి బైపాస్ రోడ్డు పనులు త్వరితగతినపూర్తి చేయాలని ఆదేశించారు. కూటగుళ్ల ఆర్ ఓ బి,716- జిబి గోరంట్ల- కొత్తపల్లి, గోరంట్ల- హిందూపురం ప్యాకేజీ నెంబర్ 42 పనులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎ ఐ పిడి బి అశోక్ కుమార్, కే మల్లికార్జునరావు, బి నాగరాజు, ఎల్ సుజాత, గిడ్డయ్య, చిలమత్తూరు డిటి, జగన్నాథ, ఓ డి సి, బుక్కపట్నం, కదిరి ఎమ్మార్వోలు తదితరులు పాల్గొన్నారు.

# తోపుదుర్తి బ్రదర్స్, జగన్ రెడ్డి పై నిప్పులు చెరిగిన పరిటాల సునీత

ఐదవ పేజి తరువాయి

కుటుంబాలు కూడా ఫ్యాక్షన్ వల్ల ఎంతో కోల్పోయాయన్నారు. నా కుటుంబంలో నా భర్తతో పాటు మామ, మరిదిని కూడా కోల్పోయామని గుర్తు చేశారు. అలాగే సానే కుటుంబంలో వారి తండ్రి, సోదరులను కోల్పోయి ఉమ ఒంటరిగా మారారన్నారు. గంగుల కుటుంబంలో కూడా భానుమతి ఒంటరిగా మిగిలారన్నారు. ఇలా ఫ్యాక్షన్ వల్ల కుటుంబ సభ్యుల్ని కోల్పోయి పిల్లల్ని పోషించడానికి, చదివించడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డామన్నారు. ఒక పూట తిని తినక నాలుగు గోడల మధ్య ఏడ్చుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయని... ఇవన్నీ తోపుదుర్తి సోదరులకు తెలుసా అని ప్రశ్నించారు. మీ కుటుంబంలో ఎవరినైనా కోల్పోతే ఇలాంటి బాధలు ఎలా ఉంటాయో తెలుస్తాయని సునీత అన్నారు. అంతా ప్రశాంతంగా ఉన్న సమయంలో మళ్లీ గంగుల, సానే కుటుంబాలను మధ్యలోకి లాగుతున్నారని... ప్రకాష్ రెడ్డి సోదరులు పన్నుతున్న ఈ కుట్రలో బలి కావద్దని ఆమె ఆ రెండు కుటుంబాలకు విజ్ఞప్తి చేశారు. వారు చలిమంట వేసుకొని ఆనందం పొందే వ్యక్తులని ప్రకాష్ రెడ్డి సోదరులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గంగుల సానే కుటుంబాల మీద మీకు అంత ప్రేమ ఉంటే అధికారంలో ఉన్నప్పుడు వారికి ఎందుకు న్యాయం చేయలేదన్నారు. కనీసం ఎమ్మెల్సీ ఇవ్వడం లేదా ఏదైనా ఒక మంచి పదవి ఎందుకు ఇప్పించలేకపోయారన్నారు. ఇప్పుడు జగన్ జిల్లాకు వస్తున్నాడని కనీసం ఇప్పుడైనా ఆ కుటుంబాలకి న్యాయం చేసే విధంగా ఎమ్మెల్యే టికెట్ ఇప్పించగలరా అని ప్రశ్నించారు. మీకు చేతనైతే 2029 ఎన్నికల్లో రాప్తాడు టికెట్ ను గంగుల లేదా సానే కుటుంబాలకు ఇప్పించాలని సూచించారు. కక్షలు రేపడానికి ఈ రెండు కుటుంబాలను వాడుకుంటారని.. పదవులు అనుభవించడానికి మీరు ముందు ఉంటారని విమర్శలు చేశారు. ఆడవాళ్లతో రాజకీయాలు చేయడం ఇప్పటికైనా మానుకోవాలని హితవు పలికారు.

**రెడ్డి సామాజిక వర్గం పరిటాల కుటుంబంతోనే ఉంది**

పరిటాల కుటుంబం మొదటి నుంచి రెడ్డి సామాజిక వర్గంతో సఖ్యతగా ఉందని పరిటాల సునీత స్పష్టం చేశారు. కానీ రెడ్డి సామాజిక వర్గానికి పరిటాల కుటుంబం వ్యతిరేకం అన్నట్టుగా తోపు సోదరులు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పరిటాల రవి హయాంలో కూడా రెడ్డి కులస్తులతో మేము సంబంధాలు కలుపుకోవాలనుకున్న విషయం అందరికీ తెలుసునన్నారు. రెడ్డి సోదరులతో మా కుటుంబానికి ఎప్పుడు విభేదాలు లేవన్నారు. 2019 ఎన్నికల ముందు మీ గెలుపు కోసం రెడ్డి సోదరులు సొంత ఆస్తులమ్మి పనిచేసారని.. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని ఎన్ని ఇబ్బందులకు గురిచేశారో రాప్తాడు నియోజకవర్గం మొత్తానికి తెలుసు అన్నారు. అందుకే వారు మీకు దూరమయ్యారని.. ఇప్పుడు వారిని మళ్లీ దగ్గర చేసుకునేందుకు పరిటాల కుటుంబాన్ని వాడుకుంటున్నారని సునీత మండిపడ్డారు. తోపు సోదరులు చెప్పే ఇలాంటి వాటిని రెడ్డి సోదరులు నమ్మవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. తోపుదుర్తి చందు హైదరాబాద్ నుంచి వచ్చేటప్పుడు కొందరు రెడ్డి కులస్తుల పిల్లలకు ఫోన్ పే ద్వారా డబ్బు పంపి... వారికి మద్యం తాపించి రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు ఇళ్ల వద్దకు వచ్చి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడితే ఏవైనా గొడవలు జరిగినా లేదా పోలీస్ కేసులు పెట్టినా ఇవన్నీ పరిటాల కుటుంబం చేయిస్తోందని.. తోపు సోదరులు ప్రచారం చేస్తారన్నారు. దయచేసి రెడ్డి సోదరులు ఎవరు ఇలాంటి వాటిని నమ్మి వారి ఉచ్చులో పడవద్దన్నారు. ఒక అమ్మగా ఒక అక్కగా వారికి విజ్ఞప్తి చేస్తున్నానని.. రెడ్డి సోదరుల పిల్లలు అంతా చదువులు, వ్యాపారాలు, వ్యవసాయంపై దృష్టి సారించాలని వారు ఉన్నతంగా ఉండాలన్నారు. ఇలా కేసుల్లో ఇరుక్కొని ఇబ్బందులు పడితే ఎవరు కాపాడలేరన్నారు...

**చంద్రబాబు, లోకేష్ పై చేసిన వ్యాఖ్యలకు నిన్ను తుక్కుతుక్కుగా కొట్టాలి**

తోపుదుర్తి చందు పై ఎమ్మెల్యే సునీత విరుచుకుపడ్డారు. వైసిపి అధికారంలో ఉండగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పై ఇష్టం వచ్చినట్లు తిట్టిన వీడియోలను ఆమె మీడియాకు చూపించారు. ఆరోజు చెప్పరాని భాషలో తిట్టడమే కాకుండా నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్న సమయంలో మొద్దు శీను బ్రతికి ఉంటే నువ్వు పాదయాత్ర చేసే వాడివా అంటూ మాట్లాడిన మాటలు ఆమె అందరికీ సెల్ ఫోన్ లో చూపించారు. అధికారం ఉన్నప్పుడు ఇలా ఇష్టం వచ్చినట్లు మాట్లాడి.. ఇప్పుడు చంద్రబాబు గారు లోకేష్ గారు అంటూ మర్యాద ప్రదర్శిస్తున్నారన్నారు. నీ మీద కేసులు పెట్టే ఉద్దేశం ఉండి ఉంటే తుక్కుతుక్కుగా కొట్టి లోపల వేయించేవారమన్నారు. కానీ మా ముఖ్యమంత్రి చంద్రబాబు అలాంటివి ప్రోత్సహించడం లేదన్నారు. ఎన్నికల సమయంలోనూ లేదా ఇతర సమయాల్లో జరిగే గొడవలను పట్టించుకోవద్దని.. మనం ప్రజల కోసం పనిచేయాలని చెబుతున్నారన్నారు. అదే సైకో జగన్ రెడ్డి ప్రభుత్వంలో మాలో ఎవరైనా ఇలాంటి మాటలు మాట్లాడి ఉంటే..మీరు ఏం చేశారో అందరికీ తెలుసునన్నారు. చిన్న చిన్న వీడియోలు పెట్టిన దానికే స్టేషన్లకు పిలిపించి, కొట్టించి, కేసులు పెట్టించిన చరిత్ర మీదని సునీత అన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలాంటివి ప్రోత్సహించడం లేదన్నారు.

**ఎంపీపీ ఎన్నిక గెలవడం మాకు పెద్ద సమస్య కాదు**

రామగిరి ఎంపీపీ స్థానాన్ని మేము కావాలనుకుంటే ఆపే శక్తి మీ వద్ద లేదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇక్కడ మొత్తం 09మంది సభ్యులు ఉంటే 8మంది వైసీపీ వారున్నారని ఒకరు మాత్రమే తెలుగుదేశం పార్టీ వారు ఉన్నారని...అది కూడా మహిళలకు రిజర్వ్ అయిన స్థానం అని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో మా ముఖ్యమంత్రి చంద్రబాబు పోటీ చేయవద్దని చెప్పినందుకు మీరు ఆస్థానాలు గెలిచారన్నారు. లేకుంటే ఆరు మండలాల ఎంపీపీ స్థానాలను మేమే కైవసం చేసుకునే వారమన్నారు. మీ వద్ద 8 మంది ఎంపీటీసీలు ఉండి కూడా ఎందుకు ఎంపీపీ గెలవలేదన్నారు. మీ ఎంపీటీసీల మీద నమ్మకం లేకనే క్యాంపు రాజకీయాలు చేశారన్నారు. వారంతా మీ పార్టీ వారైతే వారికి డబ్బు ఇచ్చి... ఎందుకు క్యాంపులకు తరలించాలని ప్రశ్నించారు. ఎంపీపీ ఎన్నిక ముందు రోజు ముగ్గురు బీసీ నాయకులను ఎంపీడీవో కార్యాలయానికి మారణాయుధాలతో పంపించి గొడవలు పెట్టించారన్నారు. మీ సోదరులు హైదరాబాదులో విలాసవంతంగా ఉండాలి... ఇలాంటి గొడవలకు బీసీలను పంపుతారా అంటూ నిలదీశారు. మరుసటి రోజు బాగేపల్లి టోల్గేట్ వద్ద 11:10 నిమిషాలకు వచ్చారని... అక్కడి నుంచి రామగిరి కి గంటలోపు ఎలా వస్తారని ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగానే ఎన్నికకు హాజరుకాకుండా.. పెనుకొండలో రచ్చ చేశారన్నారు. ఆ మరుసటి రోజు కూడా ఎంపీటీసీ లను తీసుకురాకుండా రామేశ్వరం తరలించారన్నారు. రాష్ట్రంలో అన్నిచోట్ల ఎంపీపీ స్థానాలను వైసీపీ గెలుచుకుందని గొప్పలు చెప్పే మీరు రామగిరిలో పూర్తిస్థాయిలో బలం ఉన్నా ఎందుకు గెలిపించుకోలేని దద్దమ్మ ఉన్నాడన్న విషయాన్ని జగన్ రెడ్డి గుర్తించాలన్నారు. ఎంపిపి గెలవలేక మా మీద పడి ఏడుస్తున్నారని... వేటకొడవళ్లు ఇతర ఆయుధాలతో.. ఒక అశాంతి సృష్టించారని అన్నారు...

**పాపిరెడ్డిపల్లి సంఘటన అనుకోకుండా జరిగింది**

ఎంపీపీ ఎన్నిక గెలవలేదన్న అక్కసుతో... ప్రకాష్ రెడ్డి ప్రతిదీ రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగాది పండుగ రోజు పాపిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన సంఘటన అనుకోకుండా జరిగింది తప్ప ఉద్దేశపూర్వకంగా చేసింది కాదన్నారు. ఈ సంఘటనలో లింగమయ్య చనిపోవడం చాలా బాధాకరమన్నారు. ఇది మా కుటుంబాన్ని ఎంతో బాధించిందన్నారు. పండుగ రోజు చిన్న విషయంలో జరిగిన గొడవ కారణంగానే లింగమయ్య చనిపోయారన్నారు. వాస్తవంగా రామగిరి మండలంలో ఎలాంటి ఫ్యాక్షన్ గొడవలు లేవన్నారు. గతంలో ఎప్పుడూ కూడా ఇలాంటి సంఘటనలు జరగలేదని సునీత వివరించారు. మా కుటుంబం 40 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉందని... ఏ ఒక్కరోజు కూడా ఇలాంటి వాటికి తావు ఇవ్వలేదన్నారు. గ్రామాల్లో అంత ప్రశాంతంగా ఉండాలని.. పిల్లలు బాగా చదువుకోవాలన్నది మా సంకల్పం అన్నారు. పాపిరెడ్డి పల్లిలో మీ పార్టీ నేత చనిపోతే ఇప్పటివరకు ఎవరైనా పరామర్శించారా అని నిలదీశారు. ఆ కుటుంబం పై ప్రేమ ఉంటే ప్రకాష్ రెడ్డి ఎందుకు వెళ్లలేదు చెప్పాలన్నారు. కనీసం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ధ్యాస కూడా మీకు లేదన్నారు.

**జగన్ రెడ్డి లింగమయ్య కుటుంబాన్నే కాదు... మీ పార్టీ బాధితులను కూడా పరామర్శించండి**

సత్యసాయి జిల్లా. (అనంత ప్రభ )రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామంలో వాస్తవంగా ఏం జరిగిందన్నది తెలుసుకోకుండా ప్రకాష్ రెడ్డి చెప్పిన మాటలు విని జగన్ రెడ్డి జిల్లాకు వస్తున్నారన్నారు. అయితే లింగమయ్య తో పాటు మీరు పరామర్శించాల్సిన వారు చాలామంది ఉన్నారని.. ఆయన వచ్చేటప్పుడు సూట్ కేసులో కొన్ని జతల దుస్తులు ఎక్కువగా పెట్టుకుని రావాలని సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని 6 మండలాల్లో మాజీ ఎమ్మెల్యే వల్ల నష్టపోయిన వైసిపి నాయకులు చాలా మంది ఉన్నారని.. వారిని కూడా పరామర్శిస్తే మరీ మంచిదన్నారు. వారికి కూడా న్యాయం చేసినవారవుతారని సూచించారు. తోపుదుర్తి గ్రామానికి చెందిన మహేశ్వర్ రెడ్డి అనే యువకుడిని రైలు పట్టాలపై పడుకోబెట్టి చంపారని ఆ కుటుంబంతో పాటు జి కొత్తపల్లి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి పై హత్యాయత్నం చేశారని ఆ కుటుంబాన్ని, సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై నిర్ధాక్షణంగా దాడి చేశారని ఆ కుటుంబాన్ని కూడా మీరు పరామర్శించాలన్నారు. అలాగే వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన చాలా కుటుంబాలను మీ ప్రభుత్వ హయాంలో ఇల్లు జైలు-జైలు ఇల్లు అంటూ చూపించారని.. వారి కుటుంబాలతో పాటు అమ్మ డైరీ పేరుతో పాలు సేకరించి డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని ఆ మహిళల కుటుంబాలను కూడా జగన్ పరామర్శించాలన్నారు. అలాగే రియల్ ఎస్టేట్ విషయంలో ఎంతోమందిని మోసం చేసి భూములు లాక్కున్నారని వారందరినీ కూడా మీరు పరామర్శించాలని సునీత సూచించారు. మరోవైపు ఒక బీసీ సమాజిక వర్గానికి చెందిన ఎస్ఐ సుధాకర్ యాదవ్... నిజాయితీగా డ్యూటీ చేస్తే ఆయన్ని కించపరిచే విధంగా మాట్లాడటం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ ఎన్నికల్లో ఆయన నిజాయితీగా వ్యవహరించారన్నారు. తప్పు చేసిన వారిని స్టేషన్లకు పిలిపిస్తే... మీకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారా అంటూ నిలదీశారు. ఎంపీపీ ఎన్నిక సమయంలో ఎంపీటీసీలతో సుధాకర్ యాదవ్ తమకు ఫోన్లో మాట్లాడించారంటూ అసత్య ఆరోపణలు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు చేతనైతే నిరూపించాలని సవాల్ విసిరారు. మేము ఎంపీపీ ఎన్నిక గెలవాలనుకుంటే మమ్మల్ని ఎవరు ఆపలేరని.. ఆ శక్తి మాకు పరిటాల రవి ఇచ్చారని సునీత అన్నారు.

చివరగా ఒక గ్రామంలో జరిగిన సంఘటన ఫ్యాక్షన్ గా చిత్రీకరించి... జగన్ రెడ్డి వస్తున్నారని అయితే ఆయన వచ్చే ముందు కారు బాంబు, సూట్ కేస్ బాంబులు, ఆయన తండ్రి హయాంలో జరిగిన హత్యలకు సమాధానం చెప్పిన తర్వాతే జిల్లాకి రావాలని పరిటాల సునీత డిమాండ్ చేశారు. ఫ్యాక్షన్ రాజకీయాలు చేసే అంశంపై ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని పరిటాల సునీత అన్నారు...







# ఇంట్లోనే ఈజీగా పీల్ ఆఫ్ మాస్క్ తయారు చేసుకోండిలా..!



చాలామంది అమ్మాయిలు.. వాళ్ల బ్యూటీ కేర్‌లో పీల్ - ఆఫ్ మాస్క్‌లు వాడుతూ ఉంటారు. పీల్ - ఆఫ్ మాస్క్‌లు చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. ఇవి డెడ్ సెల్స్‌ను తొలగించి, చర్మ రంధ్రాలను అన్‌లాగ్ చేయడంలో సహాయపడతాయి. చర్మం నుంచి మురికి, నూనె, ఇతర మలినాలను తొలగించి రిఫ్రెష్‌గా మారుస్తుంది. మొటిమలు, మొటిమల మచ్చలను తొలగిస్తాయి. పీల్-ఆఫ్ మాస్క్‌లను తరచుగా వాడితే.. చర్మం మృదువుగా, కోమలంగా మారుతుంది. ముడతలు, గీతలు కూడా మాయం అవుతాయి. అయితే, చాలామంది మార్కెట్లో దొరికే పీల్ - ఆఫ్ మాస్క్‌లను ఎక్కువగా వాడుతూ ఉంటారు. మన ఇంట్లో దొరికే సహజ పదార్థాలతో.. పీల్ - ఆఫ్ మాస్కాలను సులభంగా తయారు చేసుకోవచ్చు.

**చార్కోల్ పీల్ - ఆప్ మాస్క్..**

మీ సౌంద్య సంరక్షణలో చార్కోల్ అద్భుతం చేస్తుందనే చెప్పాలి. ఇది చర్మం నుంచి టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. చర్మ రంధ్రాలను లోతుగా శుభ్రపరుస్తుంది. పోర్స్ బిగించి, చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. చర్మాన్ని కాంతివంతంగా మారుసుతుంది. చార్కోల్ పీల్ - ఆప్ మాస్క్‌ను తయారు చేయడానికి.. ఒక టేబుల్ స్పూన్ యాక్టివేటెడ్ చార్‌కోల్ పౌడర్, ఒక టేబుల్ స్పూన్ బెంటోనైట్ క్లే, ఒక టేబుల్ స్పూన్ అన్ ఫ్లేవర్డ్ జెలటిన్‌ను ఒక గిన్నెలో తీసుకుని మిక్స్ చేయండి. దీనిలో ఒక టేబుల్ స్పూన్ నీళ్ళు వేసి పేస్ట్‌లా చేయాలి. దీన్ని మీ ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయండి. ఇది 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత దీన్ని మెల్లగా తొలగించండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మీ ముఖం ప్రకాశవంతంగా మారుతుంది.

**ఎగ్ వైట్ పీల్ - ఆఫ్ మాస్క్..**

ఎగ్ వైట్‌లో ప్రోటీన్ మెండుగా ఉంటుంది. ఇది చర్మాన్ని బిగుతుగా ఉంచుతుంది, మొటిమలు, మొటిమల మచ్చలను దూరం చేస్తుంది. మొటిమల సమస్యతో బాధపడే వారికి ఈ పీల్ - ఆఫ్ మాస్క్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. దీన్ని తయారు చేయడానికి.. గుడ్డు తెల్లసొనను.. నురుగులా అయ్యేవరకు బీట్ చేయండి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి.. 10-15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత దాన్ని పీల్ చేయండి.

**కాఫీ పీల్ - ఆఫ్ మాస్క్..**

కాఫీలో యాంటీఆక్సిడెంట్ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది వృద్ధాప్యా ఛాయలను నిరోధిస్తుంది, వాపును తగ్గిస్తుంది, చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. కాఫీ పీల్-ఆఫ్ మాస్క్‌ను తయారు చేయడానికి, ఒక టేబుల్ స్పూన్ కాఫీ పొడిలో, ఒక టేబుల్ స్పూన్ తేనెను, అన్ ఫ్లేవర్డ్ జెలటిన్ మిక్స్ చేయండి. దానిలో ఒక టేబుల్ స్పూన్ నీళ్ళు వేసి మెత్తగా పేస్ట్ అయ్యేవరకు కలపాలి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి.. 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఈ తర్వాత పీల్ ఆఫ్ చేయండి. ఈ మాస్క్ మీ చర్మాన్ని మృదువుగా, రిఫ్లేష్‌గా ఉంచడమే కాకుండా.. ముతలు, గీతలను తగ్గిస్తుంది.

**కీరా పీల్ - ఆఫ్ మాస్క్..**

వేసవి అధిక ఉష్ణోగ్రతల నుంచి చర్మాన్ని రక్షించడానికి.. కీరా పీల్ ఆఫ్ మాస్క్ బెస్ట్ అని చెప్పొచ్చు. కీరా శీతలీకరణ గుణాలు మెండుగా ఉంటాయి, ఇది వడదెబ్బ తగిలిన చర్మాన్ని శాంతపరుస్తుంది, మంట, ఎరుపును దూరం చేస్తుంది. కీరా పీల్ - ఆఫ్ మాస్క్ తయారు చేయడానికి. కీరా పేస్ట్‌లో ఒక టేబులు స్పూన్ అన్ ఫ్లేవర్డ్ జెలటిన్ వేస్ మెత్తని పేస్ట్‌లా చేయండి. ఈ పేస్ట్‌ను ముఖానికి అప్లై చేసి.. 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత పీల్ చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. సన్‌బర్న్, పిగ్మెంటేషన్, టాన్ సమస్యలు దూరం అవుతాయి.

AP 4PG 04 04 2025 FRIDAY qxp_Layout 1 04-04-2025 08:47 AM Page 4



# బొమ్మరిల్లు బ్యూటీ జెనీలియాకు చేదు అనుభవం



టాలీవుడ్ సినిమా దగ్గర అతి తక్కువ కాలంలో మంచి ముద్ర వేసుకున్న హీరోయిన్ కొందరే కనిపిస్తారు. మరీ స్టార్ట్ హీరోయిన్స్ రేంజ్ లో కాకపోయినా వరుస అవకాశాలు పెద్ద హీరోస్ తో కూడా నటించే ఛాన్స్ లని కొట్టేసిన బ్యూటీస్ గా కొందరు కనిపిస్తారు. ఇంకా ఇంట్రెస్టింగ్ గా అలాంటి వారిలో స్కిన్ షో లాంటివి కూడా లేకుండా ఉన్నవారు లేకపోలేరు. కాగా ఇలా తెలుగు సినిమా దగ్గర తక్కువ కాలంలోనే మంచి ముద్ర వేసుకున్న అప్పటి జెనరేషన్ హీరోయిన్స్ లో జెనీలియా అంటే తెలియని వారు ఎవరూ ఉండకపోవచ్చు. మెయిన్ గా బొమ్మరిల్లు హాసినిగా జెనీలియా ఒక గుర్తుండిపోయే పాత్ర తెలుగు ఆడియెన్స్ కి అందించింది. కాగా తెలుగులో వరుస సినిమాలు అంతే కాకుండా వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ ని జెనీలియా అందుకోవడం విశేషం.

ఇలా మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తో ఆరెంజ్ అనే సినిమా చేసి అక్కడితో తెలుగు సినిమాకి దాదాపు స్వస్తి చెప్పేసింది. కాగా ఆ సినిమా హిట్ అయ్యి ఉంటే మరిన్ని అవకాశాలు వచ్చి ఉండేవి ఏమో కానీ అదే సినిమా దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ కాంబినేషన్ అని ఓకే చేసిందో ఏమో కానీ బొమ్మరిల్లు చిత్రంలో ఎంతో అలరించిన ఈమె ఆరెంజ్ సినిమాలో అప్పటి ఆడియెన్స్ మైండ్ సెట్ ని అంతే ఇరిటేట్ కూడా చేసింది. కాగా ఇపుడు ఈ సినిమా క్లాసిక్ అయ్యింది అది మరో విషయం కానీ ఆ సినిమా తర్వాత దాదాపు తెలుగు సినిమాలు మాత్రమే కాకుండా హిందీలో కూడా సినిమాలు జెనీలియా వదిలేసింది. అలా కొన్నాళ్ళు గ్యాప్ ఇచ్చి మళ్ళీ సినిమాల్లోకి వద్దాం అనుకునే సమయంలో మాత్రం ఆమె ఎమోషనల్ గా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నట్టుగా తెలిపింది.

తనకి బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్ ముఖ్ ని పెళ్లి చేసుకున్నాక వారికి పిల్లలు పుట్టిన తర్వాత ఇదంతా తన లైఫ్ లో జరిగిందట. చిరంజీవిని తిడతావా.. ఆ నటిని 50 మంది కలిసి, నేటికీ పీడకలే"చిరంజీవిని తిడతావా.. ఆ నటిని 50 మంది కలిసి, నేటికీ పీడకలే" పదేళ్ల తర్వాత సినిమాల్లోకి వస్తున్నావ్ ఇదంతా నీకు వర్కౌట్ అవ్వదు అనే చాలా మంది హేళన చేసేవారు అని జెనీలియా తెలిపింది. ఇక ఫైనల్ గా అవన్నీ పక్కన పెట్టి డేర్ చేసి ఫీమేల్ లీడ్ లో చేసానని తెలిపింది. కాగా ఇన్నేళ్ల గ్యాప్ తర్వాత తన భర్త తోనే 'వేద్' అనే సినిమాలో జెనీలియా నటించి హిట్ కొట్టి హిందీలో మంచి కంబ్యాక్ ఇచ్చింది. అన్నట్టు ఈ చిత్రం కూడా ఏదో కాదు తెలుగులో మాజీ భార్య భర్తలు సమంత, నాగ చైతన్య నటించిన భారీ హిట్ చిత్రం 'మజిలీ'కి రీమేక్ గా తన భర్తతో చేసి మరీ జెనీలియా హిట్ కొట్టింది. ఇక ఇక్కడ నుంచి మళ్ళీ సినిమాల్లో ఆమె బిజీగా మారగా ప్రస్తుతం తెలుగులో కూడా ఒక సినిమా చేస్తున్నట్టుగా భోగట్టా.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవిందే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ భారీ పౌరాణికం.. ఇండియన్ హిస్టరీలో రానటువంటి మూవీకి ప్లాన్.. నాగవంశీ



తెలుగు సినిమా దగ్గర ఉన్నటువంటి టాప్ మోస్ట్ దర్శకుల్లో అంతా పాన్ ఇండియా సినిమా వైపు వెళుతున్నారు కానీ ఎప్పుడో వరల్డ్ క్లాస్ థాట్ ప్రాసెస్ తో సినిమాలు చేసిన దర్శకుడు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాత్రం ఇప్పటికీ వెనుకబడి ఉండడం అనేది తన అభిమానులకి కొంచెం ఇబ్బందికర అంశమే అనిక్ చెప్పక తప్పదు. కాగా త్రివిక్రమ్, రాజమౌళి అలానే సుకుమార్ ఈ ముగ్గురూ తెలుగు సినిమా దగ్గర వేసుకున్న ముద్ర వేరు. ముగ్గురూ సెపరేట్ లీగ్ తో తమ మార్క్ సినిమాలు తీసి అలరించారు. ఇక ముగ్గరంలో రాజమౌళి త్రివిక్రమ్ నడుమ కొన్ని అంశాలు కలుస్తాయి. ఇద్దరికీ చరిత్ర కోసం ముఖ్యంగా మన పురాణాలు నుంచి ప్రేరణ చెందడం వారి సినిమాల్లో ఎన్నో సీన్స్ లో కనిపిస్తూ ఉంటాయి. అయితే రాజమౌళి ఇలా పలు హిస్టారికల్ సినిమాలు వాటిలో వాటి ఛాయలు పెట్టి చేశారు కానీ ఇంకా త్రివిక్రమ్ నుంచి ఇలాంటి సినిమాలు ఇంకా పడలేదు.

సో దీనితో గురూజీ నుంచి ఒక సరైన సినిమా ఎప్పుడు పడుతుందా అని చూస్తున్న వారికి మాత్రం త్రివిక్రమ్ ఇచ్చే సమాధానం మామూలు రీతిలో ఉండదు అని తన ఆస్థాన నిర్మాత సూర్య దేవర నాగవంశీ చెబుతున్నారు. కాగా నాగవంశీ త్రివిక్రమ్ కాంబినేషన్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్ తో ఇద్దరితో సినిమాలు ఉన్నాయి. కాగా ఈ ఇద్దరిలో ఒక సినిమా మాత్రం వచ్చాక మొత్తం ఇండియన్ సినిమా మాట్లాడుకునే రేంజ్ లో ఉంటుంది అని చెబుతున్నారు. కాగా పలు ఇతిహాస సినిమాలు ఇపుడు తక్కువ అవుతున్నాయి అనే ప్రశ్నకి త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్న సినిమా అయితే అసలు అటు రామాయణం, మహాభారతం లతో సంబంధం లేకుండా ఇపుడు వరకు రాని కొత్త సినిమాగా తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలిపారు.

దీనితో త్రివిక్రమ్ గేమ్ లోకి కొంచెం లేట్ గానే వస్తున్నప్పటికీ ఇండియన్ సినిమా దగ్గర దిమ్మ తిరిగిపోయే సినిమాతో రాబోతున్నారని చెప్పవచ్చు. కాగా త్రివిక్రమ్ కి మహారభారతం, రామాయణ ఇతిహాసాలపై ఉన్న పట్టు ఏ పాటిదో తన పాత ఇంటర్వ్యూలు చూస్తే తెలుస్తుంది.

అంత అవగాహనా ఉన్న త్రివిక్రమ్ మంచి క్లారిటీతో ఓ సినిమా చేస్తే దాని ఇంపాక్ట్ ఖచ్చితంగా మరో లెవెల్లో ఉంటుంది. సో తన నుంచి ఆ చిత్రం ఎపుడు వస్తుందో ఏ హీరోతో వస్తుందో అనేది ఇప్పుడుకి సస్పెన్స్ గానే నిలిచింది. సో వేచి చూడాలి ఈ ప్రాజెక్ట్ ఏంటి ఎవరితో అనేది. కాగా త్రివిక్రమ్ నుంచి గత ఏడాదిలో సూపర్ స్టార్ మహేష్ బాబుతో గుంటూరు కారం సినిమా వచ్చింది. ఆ సినిమా తర్వాత అల్లు అర్జున్ తో సినిమా స్టార్ట్ కావాల్సి ఉంది కానీ ఈ సినిమా ప్రస్తుతానికి హోల్డ్ లో ఉందట.

# షణ్ముఖ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

ఎలాంటి వైద్య వసతులు లేని మారుమూల గ్రామంలో నిత్యం పూజలు చేసే ఉపాసకుడు విగాండ (చిరాగ్ జానీ) దంపతులకు ఆరు ముఖాలతో కురూపిగా ఉన్న కుమారుడు జన్మిస్తాడు. ఆ బాలుడి ముఖం చూసిన వారాంత షాక్ గురవుతుంటారు. తన కుమారుడికి విగాండ షణ్ముఖ అని నామకరణం చేస్తాడు. తన కుమారుడు కూరుపి అవతారం నుంచి అందగాడుగా కావడానికి మాంత్రికుడు సలహాతో ఓ ప్రయత్నం చేస్తుంటాడు. ఇదిలా ఉండగా, కార్తీ (ఆది సాయికుమార్) పోలీస్ ఆఫీసర్. డ్రగ్స్ మాఫియాను పట్టుకొనేందుకు వెళ్లిన సమయంలో జరిగిన దాడిలో తన పిస్టల్ కోల్పోతాడు. ఇక కాలేజీలో లవర్ సారా (అవికా గోర్) క్రిమినాలజీపై రీసెర్చ్ చేసి.. అదృశ్యం అవుతున్న అమ్మాయిల ఆచూకీ కోసం ఆరా తీస్తుంటుంది. మహేశ్ బాబు కెరీర్ లోనే చెత్త సినిమా.. 9 ఏళ్లకు తప్పు ఒప్పుకున్న డైరెక్టర్.. ఎవరంటే?"మహేశ్ బాబు కెరీర్ లోనే చెత్త సినిమా.. 9 ఏళ్లకు తప్పు ఒప్పుకున్న డైరెక్టర్.. ఎవరంటే?"

తన కుమారుడిని అందగాడిగా చేయడానికి విగాండ ఎలాంటి నేరాలకు పాల్పడ్డాడు? అమ్మాయిల అదృశ్యానికి విగాండకు ఏదైనా సంబంధం ఉందా? కార్తీ, సారా ఎందుకు విడిపోయారు? కార్తీ, సారా మధ్య మళ్లీ ప్రేమ చిగురించిందా? పొగొట్టుకొన్న తుపాకిని కార్తీ సంపాదించుకొన్నాడా? సారాను విగాండ మనుషులు కిడ్నాప్ చేసి ఏం చేశారు? ఈ కథలో శ్రీకాంత్, కౌశిక్ (కౌశిక్), వర్షిత (అరియానా గ్లోరి), కమల్ (ఆదిత్య ఓం) పాత్రలు ఏంటి? షణ్ముఖ చివరికి అందగాడుగా మారాడా? అనే ప్రశ్నలకు సమాధానమే షణ్ముఖ సినిమా కథ. ఆరు ముఖాలు ఉన్న కురూపి షణ్ముఖ జననంతో సినిమా కథ ఆసక్తిగా మొదలవుతుంది. అయితే షణ్ముఖను అందగాడుగా చేయాలనే తండ్రి విగాండ ప్రయత్నాలు ఏం విధంగా ఉంటాయనే క్యూరియాసిటీని దర్శకుడు క్రియేట్ చేశారు. కానీ కథను సామాజిక అంశాలు, డ్రగ్స్ యాక్టివిటీస్ వైపు మళ్లించడం వల్ల కథ ట్రాక్ తప్పిందా? అనే అనుమానం కలుగుతుంది. షణ్ముఖ ఎపిసోడ్ వరకు రకరకాల పాత్రలు, వారి మధ్య సన్నివేశాలు ప్రేక్షకుడిని గందరగోళానికి గురి చేస్తాయి. దర్శకుడు ఎంచుకొన్న స్క్రీన్ ప్లే కూడా కాంప్లికేటెడ్‌గా ఉండటంతో ఏం జరుగుతుందనే విషయం అర్ధం కాదు. కానీ చివరి 20 నిమిషాలు కథను నడిపించిన విధానం దర్శకుడికి కథపై ఉన్న పట్టు ఏమిటో తెలుస్తుంది. అందుకే పవన్ కల్యాణ్ కు ఓటేయలేదు.. కోర్ట్ హీరోయిన్ శ్రీదేవి"అందుకే పవన్ కల్యాణ్ కు ఓటేయలేదు.. కోర్ట్ హీరోయిన్ శ్రీదేవి" నటీనటుల విషయానికి వస్తే.. ఆది సాయికుమార్ పోలీస్ ఆఫీసర్‌గా తన పాత్రలో ఒదిగిపోయాడు. ఆ క్యారెక్టర్ తగినట్టుగా యాటిట్యూడ్, బాడీ లాంగ్వేజ్‌ను చక్కగా చూపించాడు. కథలో వేరియేషన్స్ ఎక్కువగా ఉండటం.. అలాగే పాత్రలు కూడా ఎక్కువగా ఉండటం వల్ల సోలోగా ఆది చేయడానికి స్కోప్ లేకపోయింది. అవిక గోర్ గ్లామర్‌తోపాటు ఫెర్ఫార్మెన్స్‌తో మెప్పించే ప్రయత్నం చేసింది. చిరాగ్ జానీ, ఆదిత్య ఓం తదితరులు ఫర్వాలేదనిపించారు. ఆరియానా గ్లోరి ఇతరులు అతిథి పాత్రలకే పరిమితమయ్యారు.

టెక్నికల్ విషయానికి వస్తే..ఈ సినిమాకు అసలు సిసలైన హీరో రవి బస్రూర్. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో పలు సన్నివేశాలను బాగా ఎలివేట్ చేశాడు. చివరి 20 నిమిషాలు సినిమాలో రవి బస్రూర్ మార్క్ కనిపించింది. మిగితా సాంకేతిక అంశాలు ఫర్వాలేదనిపిస్తాయి. తులసీరామ్ సాప్పని, రమేష్ యాదవ్, షణ్ముగం సాప్పని అనుసరించిన ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయి. చివర్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో క్రియేట్ చేసిన సాంగ్ ఆకట్టుకొనేలా ఉంది.

కమర్షియల్ వాల్యూస్ కలిపి చేసిన డివోషనల్ థ్రిల్లర్ షణ్ముఖ. కథాపరంగా మంచి పాయింట్‌తో దర్శకుడు షణ్ముగం చేసిన ప్రయత్నం బాగానే ఉంది. కథను బలమైన సన్నివేశాలుగా విడగొట్టడంలో, రాసుకోవడంలో సరిగా దృష్టిపెట్టాలేదా? అనిపిస్తుంది. సినిమా ఓపెనింగ్, క్లోజింగ్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. మధ్యలో వచ్చే సన్నివేశాలు, కథ, కథనాలు కొంత వీక్‌గా అనిపిస్తాయి. క్లైమాక్స్‌లో కంటెంట్ పరంగా, రవి బస్రూర్ మ్యూజిక్ పరంగా ఓ మ్యాజిక్ చేసే ప్రయత్నం అభినందనీయం. డివోషనల్ థ్రిల్లర్స్ చూడాలనే ఆసక్తి ఉన్నవారు షణ్ముఖ సినిమాను చూడొచ్చు.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com